E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: HYDERABAD, JANGAON సంపుటి :01 సంచిక :134 బుధవారం 14 అక్టోబర్ 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 04 వెల :05/-

## పండుగ వేళ పట్టణాలకు తీపికబురు



2 లో

- మున్సిపాలిటీలకు రూ.296 కోట్ల నిధులు విడుదల
- పండుగ వేళ పట్టణ స్థానిక సంస్థలకు తీపికబురు
- 16వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు నిధుల కేటాయింపు
- చెత్త తొలగింపు, వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం
- తాగునీటి సరఫరా వ్యవస్థల మెరుగుదలకు నిధులు
- పాత మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మతులకు అవకాశం
- పెండింగ్ అభివృద్ధి పనులకు త్వరలో ఊపందుకోనున్న వేగం

## కాంగ్రెస్‌ది డ్రామాల రాజకీయం

- కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు
- రాహుల్‌పై తీవ్రస్థాయిలో ఫైర్
- రేవంత్ వ్యాఖ్యలపై సెటైర్లు
- కాంగ్రెస్‌ది రాచరిక ధోరణి
- ఓట్ల తొలగింపుపై ఆధారాలేవీ?
- ఈవీఎంలపై కాంగ్రెస్
- బురదజల్లుతోందని విమర్శ
- ఢిల్లీ నిరసనలతో ప్రజలకు ఇబ్బందులు



**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు ఢిల్లీలో నిరసనల పేరుతో చేస్తున్న డ్రామాలను దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. దేశంలో అరాచకం సృష్టించేందుకు.. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచి దిగజారి వ్యవహరిస్తున్నారని దీన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. గతంలో లోక్ సభ స్పీకర్ రాజీనామా చేయాలని పార్లమెంటులో హైడ్రామా నడిపి, నవ్వుల పాలయ్యారని ఇప్పుడు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అమిత్ షా, అజిత్ దోవల్, మోహన్ భగవత్ మా టార్గెట్ అంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. భారత దేశం ఏమైనా సోనియా కుటుంబ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాపర్టీనా అని ప్రశ్నించారు.

2 లో

## ఆధార్ ఉంటేనే ఉచిత కరెంట్!

- ఢిల్లీ సర్కార్ కీలక ఉత్తర్వులు
- అక్రమ రాయితీలకు అడ్డుకట్ట
- అసలైన లబ్ధిదారుల గుర్తింపునకు చర్యలు
- ఆన్‌లైన్‌లో ఆధార్ వివరాల సమర్పణ
- ఎన్‌రోల్‌మెంట్ ఐడీతోనూ అవకాశం
- 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- 400 యూనిట్ల వరకు 50 శాతం రాయితీ

2 లో

## లైంగిక వేధింపుల ఆరోపణలు.. కాంగ్రెస్ ఎంపీపై కేసు!

- కాంగ్రెస్ ఎంపీపై లైంగిక వేధింపుల కేసు నమోదు
- జేఎన్‌యూ ఫిర్యాదుతో రంగంలోకి ఢిల్లీ పోలీసులు
- 11 మంది విద్యార్థినుల నుంచి ఫిర్యాదులు
- నివాసానికి పిలిచి వేధించేందుకు యత్నించారని ఆరోపణలు
- ఆరోపణలపై అంతర్గత కమిటీ విచారణ
- ఆరోపణలు నిజమని తేలడంతో ఉద్యోగం నుంచి తొలగింపు
- కాంగ్రెస్‌పై, రాహుల్ గాంధీపై బీజేపీ నేతల తీవ్ర విమర్శలు



2 లో

**న్యూస్ డెస్క్,12 అక్టోబర్ (తెలుగు గళం):** జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, కాంగ్రెస్ ఎంపీ అంగోంచా బిమోల్ అకోయిజంపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. వర్సిటీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వసంత్ కుంజ్ నార్త్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్లు 75, 75(1)(i), 75(1)(iv), 79 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## రాహుల్‌కు సుప్రీంలో భారీ ఊరట!

- రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట
- పరువు నష్టం కేసు విచారణపై స్టే
- మోదీపై వ్యాఖ్యలతో నమోదైన కేసు
- ప్రతివాదులకు నాలుగు వారాల గడువు
- ఫిర్యాదుదారుడి అర్హతపై వాదనలు
- వ్యాఖ్యలపై పరిశీలన చేస్తామన్న ధర్మాసనం
- ట్రయల్ కోర్టు విచారణకు తాత్కాలిక బ్రేక్

2 లో

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపై కాంగ్రెస్ ఫోకస్!

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ ప్రత్యేక ఫోకస్
- వచ్చే మార్చిలో రెండు స్థానాలకు ఎన్నికలు
- ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన అధికార పార్టీ
- ఆరు ఉమ్మడి జిల్లాల్లో ఓటర్ల నమోదుపై నజర్
- అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కోఆర్డినేటర్ల నియామకం
- సమన్వయంతో ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు
- నియామక ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి: టీపీసీసీ అధ్యక్షుడు

2 లో



## రైతుల కరెంట్‌తో సర్కార్ చెలగాటం!

- రైతుల మెడకు డిస్కమ్ ఉచ్చు బిగింపు
- రెండు వేల మందితో లక్షల కనెక్షన్లు ఎలా
- రైతుల నెత్తిన అప్పుల భారం మోపే కుట్ర
- రాత్రివేళ రైతులను చీకట్లోకి నెట్టే యత్నం
- ఉచిత విద్యుత్‌పై సర్కార్ కొత్త ఎత్తుగడ
- రైతుల అభ్యంతరాలు బేఖాతరు చేసిన సర్కార్
- జీవో 17 వెనుక అసలు వ్యూహమేంటి
- జీవో17 ఉపసంహరించాలి.హరీశ్‌రావు డిమాండ్

**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** రాష్ట్రంలో మ్మరీడో విద్యుత్ పంపిణీ సంస్థగా ఏర్పాటైన తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఆర్ పీడీసీఎల్) ఉద్యోగులు, విద్యుత్ పంపిణీ నెట్ వర్క్, ఆస్తులు, అప్పులు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు ఇతర బాధ్యతలను బదిలీ చేస్తూ ప్రభుత్వం జీవో 17ను జారీ చేయడంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రైతు డిస్కమ్ పేరుతో ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టే కుట్ర అని మాజీ మంత్రి బిఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, సామాజికవేత్తలు, రైతులు లేవనెత్తుతున్న అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ రైతు డిస్కమ్ ఏర్పాటు చేస్తూ జీవోజారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

మిగతాది 2 లో..

## సింగరేణి కార్మికులకు సొంతిల్లు!



2 లో

**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు సూదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. పెండింగ్ లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రజాభవన్ లో మీడియాతో ఆయన మాట్లాడారు.

## సీజేపీ నిరసనల వెనుక పాక్ ఫేక్ గేమ్?



2 లో

**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** ఢిల్లీలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనల సమయంలో "ఫేక్ కంటెంట్" ఇంటర్నెట్‌ను ముంచెత్తింది. ఇలా నకిలీ వార్తల్ని, కథనాలను ప్రచారం చేసిన సోషల్ మీడియా ఖాతాలపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

## స్థానిక ఎన్నికలపై వైసీపీ పిటిషన్లు

- హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ
- పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలు
- 24 గంటల వెబ్‌కాస్టింగ్ కోరిన పార్టీ
- సీసీటీవీలు, మైక్రో అబ్జర్వర్లకు డిమాండ్
- అభ్యర్థులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి
- ధ్రువపత్రాల జారీలో అడ్డంకులపై ఫిర్యాదు



**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు ఏపీ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు కీలక అంశాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది.

2 లో

## 6 కార్పొరేషన్లపై జనసేన గురి!



2 లో

- 6 కార్పొరేషన్లు, 26 మున్సిపాలిటీలపై జనసేన కన్ను
- స్థానిక ఎన్నికల్లో సీట్ల కోసం జనసేన ప్రతిపాదన
- పవన్ కల్యాణ్‌తో టీడీపీ నేతల కీలక చర్చలు
- పార్టీ బలం, గత ఎన్నికల ఓట్ల శాతమే ప్రాతిపదిక
- సీట్ల సర్దుబాటుపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

## ఆధార్ ఉంటేనే ఉచిత కరెంట్!



**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** దేశ రాజధాని ఢిల్లీ లో ఉచిత విద్యుత్ రాయితీ పథకం ప్రయోజనాలను పొందుతున్న వినియోగదారులకు ఢిల్లీ ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యుత్ రాయితీని పొందేందుకు ఆధార్ గుర్తింపును తప్పనిసరి చేసింది. రోజురోజుకూ పెరుగుతున్న లబ్ధిదారుల సంఖ్య, ప్రభుత్వ ఖజానాపై పడుతున్న విద్యుత్ భారాన్ని నియంత్రించడంతో పాటు పథకంలో పారదర్శకతను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.

అసలైన లబ్ధిదారులను గుర్తించేందుకే..

ఢిల్లీ విద్యుత్ శాఖ విడుదల చేసిన అధికారిక నివేదికల ప్రకారం.. ఆధార్ చట్టం-2016 లోని సెక్షన్ 7 కింద ఈ ఉత్తర్వులను జారీ చేశారు. ఒకే వ్యక్తి పేరిట భారీగా విద్యుత్ కనెక్షన్లు తీసుకుని అక్రమంగా రాయితీలు పొందుతున్న వారిని అరికట్టడమే దీని ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు. అయితే, వినియోగదారులు నిర్దేశిత ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ ఆధార్ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆధార్ కార్డ్ లేని పక్షంలో, ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీ అంటే 14 అంకెల ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య ద్వారా కూడా రాయితీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. కాగా, ఢిల్లీలో ప్రస్తుతం నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించే వారికి 100 శాతం ఉచిత విద్యుత్, అలాగే 201 నుంచి 400 యూనిట్ల వరకు వినియోగించే వారికి 50 శాతం వరకు రాయితీ లభిస్తున్న విషయం తెలిసిందే.

## 6 కార్పొరేషన్లపై జనసేన గురి!



**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6 కార్పొరేషన్లు, 26 మున్సిపాలిటీలను కేటాయించాలని జనసేన నాయకత్వం కోరుతున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో సీట్ల కేటాయింపు, సర్దుబాటుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో టీడీపీ నేతలు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు జరిపిన చర్చలు తాజాగా ముగిశాయి. దీంతో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. క్షేత్రస్థాయిలో పార్టీ బలం, గత ఎన్నికల్లో సాధించిన ఓట్ల శాతాన్ని దృష్టిలో ఉంచుకుని సీట్లు కేటాయించాలని టీడీపీ ముందు జనసేన నేతలు ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం.

అయితే, ఈ సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకునే విషయంలో పవన్ కల్యాణ్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ అంశంపై మరింత లోతుగా చర్చించేందుకు జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, అలాగే లింగమనేనితో మాట్లాడాలని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. త్వరలోనే నాదెండ్లతో జరగబోయే ఈ మలి విడత చర్చల తర్వాత, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సీట్ల కేటాయింపులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పండుగ వేళ పట్టణాలకు తీపికబురు




**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** రాష్ట్రంలోని మున్సిపాలిటీలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. 16వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో నుంచి మున్సిపాలిటీల వాటా కింద రూ.296 కోట్లను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు మార్గం సుగమమైంది.

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, స్థానిక సంస్థలకు అందాల్సిన గ్రాంట్లలో రాష్ట్ర వాటాను ప్రభుత్వం సమకూర్చింది. ఆ నిధులను ప్రధానంగా పట్టణాల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారం తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ, తాగునీటి సరఫరా వ్యవస్థల మెరుగుదల, లీకేజీల నివారణ, పాత మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మతులు చేపట్టనున్నారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, రాష్ట్రంలోని మున్సిపాలిటీలను మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ తాజా నిధుల విడుదలతో మున్సిపాలిటీల్లో పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న అభివృద్ధి పనులు ఊపందుకోనున్నాయి.

## సింగరేణి కార్మికులకు సొంతిల్లు!

మొదటి పేజీ తరువాయి



ఇక నుంచి సింగరేణి కార్మికులకు మెడికల్ ఇన్ వాలిడేషన్ ఆయా ఏరియా ఆసుపత్రిలోనే జరుగుతుందన్నారు.

'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం:

కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు 'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో దసరా బోనస్ 34 శాతం ప్రకటించిన డిప్యూటీ సీఎం.. సింగరేణికి రూ.1,754 కోట్ల మేర లాభాలు వచ్చాయని, ఒక్కో ఉద్యోగికి రూ. 1,53,912 వస్తుందన్నారు. సింగరేణి శాశ్వత కార్మికులుగా 38 వేల మంది ఉన్నారని మరో 30 వేల మంది కాంట్రాక్ట్ వర్కర్లు ఉన్నాన్నారని చెప్పారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కురూ. 5,500 బోనస్ ఇస్తామన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపై కాంగ్రెస్ ఫోకస్!



TELANGANA PRADESH CONGRESS COMMITTEE

List of Assembly Wise Coordinators for the HYD-RR-MBNR Graduate Constituencies

| Sl. No. | Combined District | Name of the Assembly Constituency | Name of the Assembly Coordinator |
|---|---|---|---|
| 1 | Hyderabad | 61-Jubilee Hills | Vallala Naveen Yadav |
| 2 | Hyderabad | 71-Secunderabad Cnt | Sri Ganesh |
| 3 | Hyderabad | 59 Amberpet | V Hanumantha Rao |
| 4 | Hyderabad | 70-Secunderabad | Gaddam Vinod Kumar |
| 5 | Hyderabad | 63-Nampally | Taher Bin Hamdan |
| 6 | Hyderabad | 60-Khairatabad | Danam Nagender |
| 7 | Hyderabad | 62-Sanathnagar | Syed Azmattulah Hussaini |
| 8 | Hyderabad | 66-Charminar | Ameer Javed |
| 9 | Hyderabad | 65-Goshamahal | Obedullah Kothwal |
| 10 | Hyderabad | 69-Bahadurpura | Arikela Narsi Reddy |
| 11 | Hyderabad | 58-Malakpet | M.A. Faheem |
| 12 | Hyderabad | 57-Musheerabad | M .Anil Kumar Yadav |
| 13 | Hyderabad | 64-Karwan | Md Riaz |
| 14 | Hyderabad | 67-Chandrayangutta | Syed Nizamuddin |
| 15 | Hyderabad | 68-Yakutpura | Md. Waliullah Sameer |
| 16 | Rangareddy | 54-Pargi | Dr.T Rammohan Reddy |
| 17 | Rangareddy | 55-Vikarabad (SC) | Dr.Mallu Ravi |
| 18 | Rangareddy | 48-Ibrahimpatnam | Malreddy Ranga Reddy |
| 19 | Rangareddy | 56-Tandur | Manohar Reddy Buyyani |
| 20 | Rangareddy | 51-Rajendranagar | Medipally Satyam |
| 21 | Rangareddy | 52-Serilingampally | Aadi Srinivas |
| 22 | Rangareddy | 50-Maheswaram | K.Madan Mohan Rao |
| 23 | Rangareddy | 43-Medchal | Addanki Dayakar |
| 24 | Rangareddy | 53-Chevella (SC) | Dr.Kavvampally Satyanarayana |
| 25 | Rangareddy | 44-Malkajgiri | Mynampally Rohit Rao |
| 26 | Rangareddy | 49-LB Nagar | Balmoor Venkat |
| 27 | Rangareddy | 45-Quthbullapur | Thota Laxmi Kantha Rao |
| 28 | Rangareddy | 47-Uppal | Makkan Singh Raj Thakur |
| 29 | Rangareddy | 46-Kukatpally | Patlolla Sanjeeva Reddy |
| 30 | Mahabubnagar | 74-Mahbubnagar | Srinivas Reddy Yennam |
| 31 | Mahabubnagar | 77-Makthal | Srihari Vakiti |
| 32 | Mahabubnagar | 81-Nagarkurnool | Kuchakulla Rajesh Reddy |
| 33 | Mahabubnagar | 85-Kollapur | Krishna Rao Jupally |
| 34 | Mahabubnagar | 84-Shadnagar | Kasulavada Shankaraiah |
| 35 | Mahabubnagar | 83-Kalwakurthy | Kasireddy Narayana Reddy |
| 36 | Mahabubnagar | 75-Jadcherla | Janampalli Anirudh Reddy |
| 37 | Mahabubnagar | 76-Devarkadra | Gavinolla Madhu Sudhdhan Reddy |
| 38 | Mahabubnagar | 82-Achampet (SC) | Dr.Vamshi Krishna |
| 39 | Mahabubnagar | 73-Narayanpet | Chittem Parnika Reddy |
| 40 | Mahabubnagar | 72-Kodangal | Anumula Thirupathi Reddy |
| 41 | Mahabubnagar | 79-Gadwal | Basavaraju Saraiah |
| 42 | Mahabubnagar | 80-Alampur (SC) | D.Rajeshwer Rao |
| 43 | Mahabubnagar | 78-Wanaparthy | T. Megha Reddy |

TELANGANA PRADESH CONGRESS COMMITTEE

List of Assembly Wise Coordinators for the WRGL-KHM-NLG Graduate Constituencies

| Sl. No. | Combined District | Name of the Assembly Constituency | Name of the Assembly Coordinator |
|---|---|---|---|
| 1 | Warangal | 104-Parkal | Revuri Prakash Reddy |
| 2 | Warangal | 105-Warangal West | Naini Rajender Reddy |
| 3 | Warangal | 100-Palakurthi | Mamidala Yashashwani |
| 4 | Warangal | 106-Warangal East | Konda Surekha |
| 5 | Warangal | 107-Waradhanapet | K.R.Nagaraju |
| 6 | Warangal | 101-Dornakal (St) | Jatoth Ramachandrudu Naik |
| 7 | Warangal | 108-Bhupalpalle | Gandra Sathyanarayana Rao |
| 8 | Warangal | 102-Mahabubabad | Dr.Bhukya Naik |
| 9 | Warangal | 103-Narsampet | Donthi Madhava Reddy |
| 10 | Warangal | 109-Mulugu (St) | Danasari Anasuya Seethakka |
| 11 | Warangal | 99-Ghanpur Station | Dr. Kadiyam Kavya |
| 12 | Warangal | 98-Jangaon | Chamala Kiran Kumar Reddy |
| 13 | Khammam | 112-Khammam | Tummala Nageshwar Rao |
| 14 | Khammam | 113-Palair | Ponguleti Srinivasa Reddy |
| 15 | Khammam | 110-Pinapaka (St) | Payam Venkateshwarlu |
| 16 | Khammam | 115-Wyra (St) | Maloth Ramdas |
| 17 | Khammam | 111-Yellandu (St) | Kanakaiah Koram |
| 18 | Khammam | 118-Aswaraopeta | Jare Adhinarayana |
| 19 | Khammam | 116-Sathupalle | Dr.Matta Ragamayee |
| 20 | Khammam | 114-Madhira (Sc) | Mallu Bhatti Vikramarka |
| 21 | Khammam | 117-Kothagudem | Ramasahayam Raghuram Reddy |
| 22 | Khammam | 119-Bhadrachalam | Kethavath Shankar Naik |
| 23 | Nalgonda | 95-Nakrekal (SC) | Vemula Veersham |
| 24 | Nalgonda | 90-Kodad | Nallamada Padmavathi Reddy |
| 25 | Nalgonda | 89-Huzurnagar | Nallamada Uttam Kumar Reddy |
| 26 | Nalgonda | 96-Thungathurthi | Mandula Samuel |
| 27 | Nalgonda | 94-Bhongir | Kumbam Anil Kumar Reddy |
| 28 | Nalgonda | 92-Nalgonda | Komatireddy Venkat Reddy |
| 29 | Nalgonda | 93-Munugode | Komatireddy Rajgopal Reddy |
| 30 | Nalgonda | 87-Nagarjuna Sagar | Kunduru Jayaveer Reddy |
| 31 | Nalgonda | 97-Alair | Beerla Ilaiah |
| 32 | Nalgonda | 88-Miryalaguda | Bathula Laxma Reddy |
| 33 | Nalgonda | 86-Devarakonda | Balu Naik Nenavath |
| 34 | Nalgonda | 91-Suryapet | Ramreddy Sarvotham Reddy |

**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు వేగం పెంచింది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఉమ్మడి హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్; నల్గొండ-వరంగల్-ఖమ్మం స్థానంలో గెలిచేందుకు ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే ఈ రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన పార్టీ.. వారని గెలిపించుకోవడంపై దృష్టి సారించింది. ఈ క్రమంలో తాజాగా ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నల్గొండ, వరంగల్, ఖమ్మం ఈ ఆరు జిల్లాల్లోని నియోజకవర్గాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను పర్యవేక్షించేందుకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కోఆర్డినేటర్లను నియమించింది. ఈ మేరకు మంగళవారం టీపీసీసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ నియామక ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, జిల్లాలోని పార్టీ నేతలతో సమన్వయం చేసుకోవాలని ఈ ఆదేశాల్లో సూచించారు.

## కాంగ్రెస్‌ది డ్రామాల రాజకీయం: కిషన్ రెడ్డి!

మొదటి పేజీ తరువాయి

**రేవంత్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు:**

రాహుల్ లాగే సీఎం సీఎం రేవంత్ కు కూడా ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదని, రాహుల్ గాంధీ గజం ఎగిరితే.. నేను రెండు గజాలు ఎగురుతానంటూ రేవంత్ రెడ్డి ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. బీసీల్లో ముస్లిం మైనారిటీలను చేర్చి.. ముస్లిం బీసీలు, హిందూ బీసీలను వేర్వేరు చేసి.. వెనుకబడిన వర్గాలకు అన్యాయం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. రాముడు-శివుడు అని, మేము రాముడు- వాళ్లు రావణుడు అంటాడు. ఒకరేమో శివతాండవం అంటున్నాడు. కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే రాముడు, శివుడి గురించి మాట్లాడటం లేదు. మీరు బంగ్లాదేశ్, అమెరికా, ఇటలీ దేవుళ్ల పేర్లను ఎత్తుకోవాలని అవే మీకు సెట్ అవుతాయన్నారు. తెలంగాణలో ధర్నాలకు అనుమతి ఇవ్వకుండా ముందస్తు అరెస్టులు చేసే రేవంత్ రెడ్డి, ఢిల్లీలో మాత్రం డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు.

**ఎవరిని బెదిరించే ప్రయత్నం?**

కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేయకపోతే ఎన్నికల కమిషన్?ను బాధ్యులను చేయడం సరికాదని, దేశంలో కాంగ్రెస్ రాచరికం సాగదన్నారు. తమకు 200 మంది అధికారులు టచ్‌లో ఉన్నారని, వారంత ప్రధాని మోడీ గద్దె దిగాలని కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ అంటున్నారు. ఇలా మాట్లాడి ఎవర్ని బెదిరించే ప్రయత్నం చేస్తున్నారు? సర్ లో తొలగించిన ఓట్లలో.. తప్పులుంటే ఎందుకు ఆధారాలు చూపించాలన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు ఎవరి ఓట్లను అయినా కావాలని తొలగిస్తే.. తప్పును సరిదిద్దేందుకు బీఎల్‌ఏలకు అవకాశం ఇచ్చింది. మీ పార్టీ బీఎల్‌ఏలు ఏం చేస్తున్నారు. స్థానికంగా తప్పులను సరిదిద్దే అవకాశం ఉంది. అంతేకానీ తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అనేవిధంగా రాహుల్ గాంధీ వ్యవహార ధోరణి ఉంది. ఈవీఎం లమీద, సర్ మీద బురదజల్లుతున్న కాంగ్రెస్ పార్టీ.. గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇటీవల బ్యాలెట్ పేపర్ మీద జరిగిన ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందని ప్రశ్నించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు, జ్ఞానేష్ కుమార్‌కు, కేంద్ర ఎన్నికల సంఘానికి సంబంధం లేదు కదా? ఎందుకు ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ కనుమరుగవుతోంది? గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ ఘోర వైఫల్యం చెందుతోంది. దీనికి కూడా సీఈసీ, సీజేఐయే కారణమని చెబుతారా? అని నిలదీశారు. 2014లో వీరేవరూ లేరు కదా మీరెందుకు ఓడిపోయారు. 2019, 2024లో ఎస్ఐఆర్ లేదు కదా అప్పుడు మీరెందుకు ఓడిపోయారని ప్రశ్నించారు.

**ఢిల్లీ ప్రజలకు ఇబ్బందులు:**

పండుగల సీజన్‌లో ఢిల్లీలో నిరసనల పేరుతో జంతర్ మంతర్ వద్ద రోడ్లను జామ్ చేసి, చిన్న వ్యాపారస్తుల ఉసురు పోసుకుంటున్నారని మండిపడ్డారు. విదేశీ శక్తులతో కలిసి దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రే అవినీతిమయం: గతంలో పీవీ నర్సింహారావు, అంబేద్కర్, ఎన్టీఆర్ వంటి ఎంతోమంది మహానుభావులను కాంగ్రెస్ అవమానించిందని, అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరిస్తున్నారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాహుల్‌కు సుప్రీంలో భారీ ఊరట!



**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** ప్రధాని నరేంద్ర మోడీని ఉద్దేశించి గతంలో చేసిన వ్యాఖ్యలపై నమోదైన క్రిమినల్ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దిగువ ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణ ప్రక్రియ పై అత్యున్నత న్యాయస్థానం మధ్యంతర స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. రాహుల్ గాంధీ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. ఫిర్యాదుదారునికి నేరుగా కేసు వేసే అర్హత లేదని, ఎవరినీ వ్యక్తిగతంగా నిర్దిష్టంగా లక్ష్యం చేయలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన న్యాయస్థానం, నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, అప్పటివరకు తదుపరి విచారణను నిలిపివేస్తున్నట్లు ఆదేశించింది.

రాహుల్ గాంధీ గతంలో ప్రధాని మోదీని ఉద్దేశించి "చోరోం కే సర్దార్", "కమాండర్-ఇన్-థీఫ్" అంటూ చేసిన వ్యాఖ్యలు బీజేపీ కార్యకర్తలందరికీ అవమానించినట్లేనంటూ ఓ బీజేపీ కార్యకర్త క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. అయితే ట్వీట్లలో బీజేపీ పేరును గానీ, ఏ రాజకీయ పార్టీ సభ్యుల పేర్లను గానీ నిర్దిష్టంగా ప్రస్తావించలేదని, 'బాధిత వ్యక్తి' కాకుండా మూడో వ్యక్తి పిటిషన్ వేయడం చెల్లదని రాహుల్ తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ వ్యాఖ్యలు క్రిమినల్ పరువు నష్టం పరిధిలోకి వస్తాయా లేదా అన్న అంశాన్ని తాము పరిశీలిస్తామని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు.. ట్రయల్ కోర్టు చర్యలకు బ్రేక్ వేయడంతో రాహుల్ గాంధీకి తక్షణ న్యాయపరమైన ఉపశమనం లభించినట్లయింది.

## సీజేపీ నిరసనల వెనుక పాక్ ఫేక్ గేమ్?

మొదటి పేజీ తరువాయి



కొన్ని సోషల్ మీడియా అకౌంట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ క్రియేట్ చేశాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం, పాకిస్తాన్‌కు చెందిన పలు సోషల్ మీడియా అకౌంట్లు ఈ తప్పుడు కథనాల వ్యాప్తిలో చురుకుగా పాల్గొన్నట్లు అధికారులు గుర్తించారు. అక్టోబర్ 10న సర్ నిరసనల్లో మరణాలు సంభవించాయంటూ కొన్ని అకౌంట్లు ఫేక్ ప్రచారం చేశాయని పోలీసులు చెబుతున్నారు. భారతీయులుగా నటిస్తూ నకిలీ వీడియోలు, తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేసినట్లు గుర్తించారు. పుకార్లను వ్యాప్తి చేస్తూ.. ప్రజల్లో ఆందోళన, అశాంతి సృష్టించే అవకాశం ఉన్నట్లు భావించిన సుమారు 500 సోషల్ మీడియా పోస్టుల్ని తొలగించినట్లు అధికారులు వెల్లడించారు.

అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద నిరసన తెలియజేయడానికి వెళ్తున్న కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కన్వీనర్ అభిజిత్ దీప్కే, కోకన్వీనర్లు అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్‌లను ఢిల్లీ పోలీసులు విమానంలో అరెస్ట్ చేశారు. ఆ తర్వాతి రోజు షరతులపై విడిచిపెట్టారు. మరోవైపు, సోమవారం సుప్రీంకోర్టుకు ఇండియా కూటమి నేతలు మార్చ్‌గా వెళ్లారు. దీనిపై కూడా ఢిల్లీ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ ఎస్ఎస్)లోని సెక్షన్ 163 కింద విధించిన ఆంక్షలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు నమోదయ్యాయి.

## చంద్రబాబుతో విజయ్ భేటీ!



**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు. తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు. ఈ సంవత్సరం చెన్నైకి 4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది. ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు. విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే 'గోదావరి-కావేరి నదుల అనుసంధానం' ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది. నదుల అనుసంధానం ద్వారా భవిష్యత్తులో ఏర్పడే నీటి ఎద్దడిని నివారించవచ్చని, ఇరు రాష్ట్రాల రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు.

## స్థానిక పోరుపై వైసీపీ కోర్టు ఫైట్!

మొదటి పేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద పారామిలటరీ బలగాలను ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ తన పిటిషన్‌లో కోరింది.

రాష్ట్ర పోలీసుల జోక్యం లేకుండా, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ జరిగేలా చర్యలు తీసుకోవాలని వైసీపీ విజ్ఞప్తి చేసింది. అలాగే ఎన్నికల నిర్వహణలో పారదర్శకతను పెంచేందుకు 24 గంటల వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయడంతో పాటు మైక్రో అబ్జర్వర్లను నియమించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని కూడా వైసీపీ హైకోర్టును అభ్యర్థించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ పిటిషన్‌లో పేర్కొంది.

మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులకు అవసరమైన పత్రాల జారీ విషయంలో అడ్డంకులు ఎదురవుతున్నాయని వైసీపీ మరో పిటిషన్‌లో పేర్కొంది. కమ్యూనిటీ సర్టిఫికెట్లు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు (ఎన్‌వోసీలు), నో డ్యూస్ సర్టిఫికెట్ల జారీకి ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు అవసరమైన ధ్రువపత్రాలను సకాలంలో జారీ చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, అభ్యర్థుల భద్రత, ఎన్నికల పర్యవేక్షణతో పాటు నామినేషన్లకు అవసరమైన ధ్రువపత్రాల జారీ వంటి అంశాలు వైసీపీ పిటిషన్లలో ప్రధానంగా ఉన్నాయి. ఈ వ్యవహారంలో హైకోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## రైతుల కరెంట్‌తో సర్కార్ చెలగాటం!

మొదటి పేజీ తరువాయి

**దుర్మార్గ వైఖరికి నిదర్శనం:**

వ్యవసాయానికి, గృహాలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు రైతు డిస్కమ్ పేరుతో మరో డ్రామాకు తెరతీయడం సిగ్గుచేటు అని, రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనం అన్నారు. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, రైతు మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర? అని నిలదీశారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు ఒరిగే ప్రయోజనం ఏమిటి? రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. సర్కార్ నిర్వాకంతో అన్నదాతలు మరింత ఇబ్బందుల్లోకి వెళ్తారని ఇప్పటికే ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే దిక్కు లేదు..రేపు రైతు డిస్కంతో మరింత ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఎదురవబోతోందన్నారు. రైతు మెడకు రైతు డిస్కం ఉచ్చు కాబోతోందని.. ఉచిత విద్యుత్?పై చేతులెత్తేసేందుకే సర్కార్ కొత్త ఎత్తుగడ అని విమర్శించారు.

**కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం?**

పంటలు ఎండి రైతు కన్నీరు పెడుతుంటే.. డిస్కంల పేరిట రేవంత్ సర్కార్ రాజకీయ చదరంగం ఆడుతున్నదని హరీశ్ రావు దుయ్యబట్టారు. జీవో ప్రకారం కొత్త డిస్కమ్ పరిధిలోకి 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, ఎచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్బి, మిషన్ భగీరథ.. మొత్తంగా 30,62,853 కనెక్షన్లు రైతు డిస్కంకి బదిలీ చేశారు. ఇంత భారీ వ్యవస్థ నిర్వహణ కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం అవుతుంది? అని ప్రశ్నించారు. కేవలం 25శాతం థర్మల్ పవర్ అలకేషన్ తో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీళ్లకు అవసరం అయ్యే భారీ విద్యుత్ వ్యవస్థ ఎలా నడుస్తుంది? 6,15,651 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, 2.51 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల వ్యవసాయ ఎల్‌టీ లైన్లు.. వీటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోతే రైతుల కష్టాలకు ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. రాష్ట్ర విద్యుత్ కేటాయింపుల్లో ఇప్పటికీ 53.28 శాతం థర్మల్ విద్యుత్తే ఉందని సౌర విద్యుత్తు వాటా 35.31 శాతం మాత్రమేనన్నారు. ఇందులో థర్మల్ 25 శాతం, సోలార్ 58 శాతం, హైడల్ మొత్తంగా 100 శాతం రైతు డిస్కమ్?కు కేటాయించారని పగటి పూట మాత్రమే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయితే, రాత్రి పూట ఉండదన్నారు.

**రాత్రి పూట చీకట్లోకి నెట్టబోతున్నారా?:**

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పే ప్రభుత్వం.. పగటిపూట మాత్రమే విద్యుత్ ఇచ్చి, రాత్రివేళ రైతులను చీకట్లోకి నెట్టబోతోందా? అని ప్రశ్నించారు. 2325 ఎండబ్ల్యూ హైడల్ (జల విద్యుత్) పవర్ మొత్తం రైతు డిస్కమ్‌కే కేటాయించారు. కానీ ఈ హైడల్ పవర్ సాంకేతికంగా ఏడాదిలో కేవలం 3-4 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుందని అంటే మిగతా 8 నెలలు రైతు డిస్కమ్‌కి ఈ విద్యుత్ అందుబాటులో ఉండదు. అప్పుడు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. కొత్త డిస్కమ్‌కు భారీ రుణాలు, బకాయిలను కేటాయిస్తూ.. దాని ఆర్థిక స్థిరత్వంపై ప్రభుత్వం ఏం భరోసా ఇస్తోంది? ఈ అప్పుల భారం చివరకు రైతులపై పడేయాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు.

**పరిపాలన ఖర్చుల భారం ఎవరిది?:**

రైతు డిస్కమ్ పేరుతో వ్యవసాయ విద్యుత్ బాధ్యతలను వేరుచేసి, రేపు నష్టాల సాకుతో రైతులపై ఆంక్షలు విధించే ప్రమాదం లేదా? రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతుందని, 24 గంటల సరఫరాలో ఎలాంటి కోతలు ఉండవని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వగలదా? రైతుల అనుమానాలను నివృత్తి చేయకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లడం కుదరదన్నారు. కొత్త సంస్థ ఏర్పాటుతో అదనపు పరిపాలనా ఖర్చులు ఎంత? ఆ ఖర్చులను ఎవరు భరిస్తారు? ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల బదిలీపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతుల పేరుతో డిస్కమ్ ఏర్పాటు చేయడం గొప్ప కాదు.. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ముఖ్యం. సంస్థల పేర్లు మార్చడం, కొత్త సంస్థలు ఏర్పాటు చేయడం కాదు.. రైతుల విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే వారి అభ్యంతరాలను పక్కనపెట్టి ఎందుకు ముందుకెళ్తున్నారు? ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు లేవనెత్తిన సందేహాలకు సమాధానం చెప్పకుండా చాటు మాటుగా జీవో జారీ చేయడం వెనుక ఉద్దేశం ఏమిటి? అని నిలదీశారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వెనుక రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.. లేదంటే తక్షణం జీవో ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇండియా కూటమిపై 4 ఎఫ్ఐఆర్‌లు!



**న్యూస్ డెస్క్, 13 అక్టోబర్ (తెలుగు గళం):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలకు వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి నిర్వహించిన నిరసన ర్యాలీపై ఢిల్లీ పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. సోమవారం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు, నాయకులు కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నుంచి సుప్రీంకోర్టు వరకు చేపట్టిన భారీ ప్రదర్శనపై మొత్తం నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అమలులో బిఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 163 నిబంధనలను, నిషేధాజ్ఞలను ఉల్లంఘించి కన్నాట్ ప్లేస్, చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రదర్శనలు నిర్వహించారనే అభియోగాలపై ఈ కేసులు నమోదయ్యాయి.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు కాగా, మందిర్ మార్గ్, బారాఖంబా రోడ్ పోలీస్ స్టేషన్ లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ర్యాలీ సందర్భంగా అనుమతి లేని ప్రాంతాల్లోకి చొచ్చుకెళ్లడం, బారికేడ్లను దాటడం, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించడం వంటి ఉల్లంఘనలను ఎఫ్ఐఆర్‌లలో ప్రధానంగా ప్రస్తావించారు. తిలక్ మార్గ్, బారాఖంబా పరిధిలో నమోదైన కేసుల్లో ఆందోళనకారుల తీరుపై పోలీసులు పూర్తి వివరాలను నమోదు చేయగా, రాజకీయ ర్యాలీపై ఏకకాలంలో నాలుగు పీఎస్‌లలో క్రిమినల్ కేసులు నమోదు కావడం జాతీయ రాజధాని రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

# ఎల్టీఆర్ 1/70 చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి

- వలస గిరిజనేతరులకు అధికారుల అండనా?
- ఆదివాసీల హక్కుల పరిరక్షణకు చట్టాలను కఠినంగా అమలు చేయాలి!
- అక్రమ ఇంటి పన్నుల రసీదులను రద్దు చేయాలి
- జీఎస్పీ, తుడుందెబ్బ నాయకుల డిమాండ్




**తెలుగు గళం వెంకటాపురం, అక్టోబర్ 13:**

ఐదవ షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో ఆదివాసీల హక్కులకు భంగం కలగకుండా ఎల్టీఆర్ 1/70 చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ (జీఎస్పీ), తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. చట్టానికి విరుద్ధంగా జరుగుతున్నాయని ఆరోపిస్తున్న గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన ఇంటి పన్ను రసీదులను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం వెంకటాపురం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర, తుడుందెబ్బ మండల అధ్యక్షులు కణితి వెంకటకృష్ణ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూములు, హక్కుల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు, సుమారు 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఆదివాసీ కుటుంబం ఇంటి పన్ను విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ఆరు నెలలుగా విద్యుత్ సౌకర్యం లేక చీకట్లో జీవిస్తున్నా అధికారులు స్పందించడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ కుటుంబాల పట్ల ఒక విధంగా, ఇతరుల పట్ల మరో విధంగా వ్యవహరించడం తగదని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వలసల నియంత్రణకు సంబంధించిన నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో చండిక అమ్మవారు

**పాలకుర్తి, అక్టోబర్ 13 (తెలుగు గళం న్యూస్)**



పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు చండిక అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చనతో పాటు చండీ హోమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్ల స్థలాలు ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఎలా ఉంటాయి?

- ఎర్రబెల్లి దయాకర్‌రావును ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు పాకనాటి దామోదర్‌రెడ్డి
- భూముల కొనుగోలుపై అనుమానాలు.. బినామీ ఆస్తులపై ఆధారాలున్నాయంటూ వ్యాఖ్యలు
- ప్రభుత్వ భూముల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**పాలకుర్తి, అక్టోబర్ 13 (తెలుగు గళం న్యూస్)**

పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాలు ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఎలా ఉంటాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు పాకనాటి దామోదర్‌రెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయం తెలిసినా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 1982--83లో వారసత్వంగా కేవలం నాలుగు ఎకరాల భూమి కలిగి ఉన్న దయాకర్‌రావు ప్రస్తుతం వందల ఎకరాల భూములకు అధిపతి ఎలా అయ్యారని దామోదర్‌రెడ్డి ప్రశ్నించారు. ఒక్క ఎకరం భూమి కబ్జా చేసినట్లు నిరూపితమైతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని గతంలో ప్రకటించిన దయాకర్‌రావు, ప్రస్తుతం వస్తున్న ఆరోపణలపై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. గుర్తూరు గ్రామంలోని ఆకేరు వాగు పక్కన నాలుగు ఎకరాల భూమిని ఆక్రమించారని, అదే గ్రామంలో మరో వంద ఎకరాల భూమి వ్యవహారంలోనూ అనుమానాలున్నాయని ఆరోపించారు. తన ఆరోపణలు అవాస్తవమని నిరూపిస్తే ఎలాంటి చర్చకైనా సిద్ధమని సవాల్ విసిరారు. మూడు మండలాల్లోని డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం తన వద్ద ఉందని దామోదర్‌రెడ్డి తెలిపారు. ఈ స్థలాలకు సంబంధించిన వివరాలను ఎర్రబెల్లి తన ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరచలేదని ఆరోపించారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన చట్టాల ప్రకారం ఈ వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎర్రబెల్లికి సంబంధించినవిగా పేర్కొంటున్న బినామీ ఆస్తులపై తన వద్ద ఆధారాలున్నాయని, ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. పాలకుర్తి చౌరస్తాలో చర్చకు కూర్చుంటానని, ఆరోపణలపై సమాధానం చెప్పాలని ఎర్రబెల్లికి సవాల్ విసిరారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో శ్రీనిధి సంస్థలో



అనేక అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, ఈ అంశంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు దామోదర్‌రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ భూముల వ్యవహారాలు, ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్, దొంగరి మహేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవి, కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షుడు పబ్బ సంతోష్, మామిండ్ల వెంకన్న, మచ్చ సునీల్, కాసోజు సమ్మయ్య చారి, నునావత్ శంకర్ నాయక్, దేవసాని కృపాకర్, కృష్ణారెడ్డి, రావుల అనిల్, బొచ్చు సురేష్, అనిల్, చిక్కుడు అశోక్, మొగిలి వంశీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జయలక్ష్మీపురంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్"

**12 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి: గడిపర్తి శ్రీనివాసరావు(గ్రామ సర్పంచ్)**



**సత్తుపల్లి/వేంసూరు, అక్టోబర్13 (తెలుగుగళం) న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల జయలక్ష్మీపురం గ్రామ పంచాయతీలో మంగళవారం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు తల్లాడ సుజాత,నల్లగట్ల ప్రమీల, ఇడుపులపాటి మరియమ్మ లకు చెందిన ఇందిరమ్మ ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్ల అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాస్ మార్కింగ్ (ముగ్గుపోశారు) చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడిపర్తి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ రెండో విడతలో తమ గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు 12 మంజూరు అయ్యాయని అందరు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని వారి ఇళ్లకు కూడా త్వరలోనే మార్కింగ్ ఇస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో: ఉప సర్పంచ్ నకిరికంటి జయరాజు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

- ఆటపాటలతో సందడి చేసిన మహిళా నాయకులు, ఆసుపత్రి సిబ్బంది!
- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, చింతనిప్పుల చంద్రకళ!

**తెలుగు గళం ములుగు, అక్టోబర్ 13:**

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ హాజరయ్యారు. ఆసుపత్రి సిబ్బందితో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ పండుగ సందడిని మరింత పెంచారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపాయి. సంప్రదాయ పండుగల ద్వారా ఐక్యత, సోదరభావం, సాంస్కృతిక విలువలు మరింత బలపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్



చైర్మన్ ఆసియా రియాజ్ మీర్జా, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పిట్టల రాధిక, మున్సిపాలిటీ కౌన్సిలర్లు నల్లెల్ల స్వాతి భరత్ కుమార్, ఆలోత్ పద్మ దేవ్ సింగ్, గుగ్గిళ్ల దివ్య సుజన్, గుంటోజు పావని నిరంజన్ చారి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొద్దులుగూడెంలో పశు వైద్య శిబిరం"

- రైతులకు మినరల్ మిక్చర్ సంచులు అందించిన వైద్యురాలు సఫియా"



**సత్తుపల్లి/వేంసూరు, అక్టోబర్13 (తెలుగుగళం) న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల మొద్దులుగూడెం గ్రామంలో మంగళవారం మండల పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరంకు విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరంలో ఆవులు,గేదెలకు వచ్చిన గర్భకోశ వ్యాధులకి మండల పశు వైద్యురాలు చికిత్సలు చేశారు. దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. ఈ సందర్భంగా పాడి రైతులతో సఫియా మాట్లాడుతూ ఎదకు వచ్చిన పశువులకు సకాలంలో కట్టించుట ద్వారా వాటి యొక్క పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం సాధ్యం అవుతుందన్నారు. దీంతో పాల దిగుబడి ద్వారా పెరిగి పాడి రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందని సఫియా స్పష్టం చేశారు. పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మినరల్ మిక్చర్ సంచులు ఆమె ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో: జె.వి.ఓ. నరేష్, ఎల్.ఎస్.ఏ.గంధం శివరామకృష్ణ, అశోక్, భార్గవ్, జైన్, గోపాల మిత్రలు పరిమి గోపి,కర్రి ప్రసాద్, రాయల రామారావు, మార్వతూ మనోహర్, కొక్కెరగడ్డ రవి, కొత్తపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి..

- పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపిఎస్. దిశా నిర్దేశం..



**తెలుగు గళం న్యూస్ కడపజిల్లా అక్టోబర్ 13:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసు అధికారులు పటిష్టమైన ప్రణాళికతో పనిచేయాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపిఎస్. ఆదేశించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో కడప, పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, రాజంపేట సబ్ డివిజన్ల పోలీస్ అధికారులతో స్థానిక ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలు, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో ఎన్నికల సమయంలో ఘర్షణలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామసభలు, కార్డన్ అండ్ సర్చ్, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిని జిల్లా బహిష్కరణ, పి.డి యాక్ట్ అమలు చేయాలని ఆదేశించారు. బైండోవర్ చర్యలు, ముందస్తు అరెస్టులు, చట్టపరమైన చర్యలు అవసరమైన సందర్భాల్లో చేపట్టాలి.

అక్రమ మద్యం, నగదు, ఇతర ప్రలోభాల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి, అక్రమ ఆయుధాల రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు విస్తృత తనిఖీలు నిర్వహించాలి. సమస్యాత్మక వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలి. గ్రామాలు, పట్టణాల్లో రూట్ మార్చ్‌లు, ఫ్లాగ్ మార్చ్‌లు, విస్తృత పెట్రోలింగ్ నిర్వహించాలి. డ్రోన్ కెమెరాలతో నిఘా కొనసాగించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, రెచ్చగొట్టే పోస్టులు, వదంతుల వ్యాప్తిపై ప్రత్యేక




నిఘా ఉంచాలి. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, రూట్ మ్యాప్‌ల ను ముందుగానే సిద్ధం చేసుకోవాలి. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద నిఘా పటిష్టం చేయాలని, అత్యాధునిక సి.సి కెమెరాల వ్యవస్థ ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలోని కమాండ్ అండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించాలి. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కునేలా పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నచికేత్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పి.అడ్మిన్ కె.ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్.సుధాకర్, కడప డిఎస్పీ టి.భవాని, పులివెందుల డిఎస్పీ మురళి నాయక్, ప్రొద్దుటూరు డిఎస్పీ బాలస్వామి రెడ్డి, రాజంపేట డిఎస్పీ వెంకట రామయ్య, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధిత కుటుంబానికి రూ.1.03 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**వేలేరు (తెలుగు గళం) అక్టోబర్ 13:** వేలేరు మండల కేంద్రానికి చెందిన బత్తిని సుజాత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 1,03,000 మంజూరయ్యాయి. ఎమ్మెల్యే అందుబాటులో లేని కారణంగా మంజూరైన చెక్కును వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హామీల విఫలాలను"బిఆర్ఎస్ విజయాలను ప్రచారం చేయండి: సండ్ర పిలుపు"



సత్తుపల్లి,ఆర్ సి,అక్టోబర్13(తెలుగుగళం) న్యూస్: ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి పట్టణ, మండల, వేంసూరు మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం మంగళవారం జరిగింది.సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కరోనా సమయంలో ప్రైవేట్ ఉపాధ్యాయులను ఆదుకున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో అసంతృప్తి నెలకొందని, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని, కరువు మండలాల ప్రకటన, ఉపాధి హామీ పనిదినాల పెంపుపై ఇచ్చిన హామీలను అమలు చేసి రైతులు, గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో బొగ్గు ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ కేటీపీఎస్, మణుగూరు థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిర్వహణపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. సింగరేణి బొగ్గు వ్యవహారంపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవాలని, బీఆర్ఎస్ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సండ్ర వెంకట వీరయ్య సూచించారు.

# భూ రీసర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి..



సత్తుపల్లి/తల్లాడ, అక్టోబర్13(తెలుగు గళం) న్యూస్: నియోజకవర్గ పరిధిలోని తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో భూ రీసర్వేను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. మంగళవారం ఆ గ్రామంలో సర్వే జరుగుతున్న తీరును స్థానిక తహసిల్దార్ కరుణాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. భూ సర్వేను పారదర్శకంగా చేయాలని ఆదేశించారు. రైతుల భూమి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సర్వే చేయాలని సూచించారు. మొదట విడతలో భాగంగా లక్ష్మీపురం, కుర్నవల్లి, తెలగారం, బసవాపురం గ్రామాల్లో భూ సర్వే కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# రైతులకు సాగు వద్దనడం సిగ్గుచేటు:బీఆర్ఎస్ నేత బానోతు వినోద్ కుమార్

**కాళేశ్వరం జలాలు విడుదల చేసి రెండో పంటను కాపాడాలి**

**విద్యుత్,ఎరువుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్**

తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ

వర్షపాతం లేదనే సాకుతో రైతులను రెండో పంట వేయవద్దని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు బానోతు వినోద్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రెండో పంటపై రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.సాగు ఆగిపోతే ఆ ప్రభావం కేవలం అన్నదాతలపైనే కాకుండా,వ్యవసాయ కూలీలు,అనుబంధ రంగాలపై ఆధారపడిన లక్షలాది కుటుంబాలపై తీవ్రంగా పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పంట దిగుబడి తగ్గితే రాష్ట్ర,దేశ ఆహార భద్రత ప్రమాదంలో పడటంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.సంక్షోభ సమయాల్లో రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాల్లో ఒకటైన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వెంటనే నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా




కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్,రైతుబంధు అందించి వ్యవసాయాన్ని నిలబెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ప్రస్తుత ప్రభుత్వం యాప్‌ల పేరుతో రైతులను అయోమయానికి గురిచేయకుండా ప్రతి అర్హుడైన రైతుకు సకాలంలో యూరియా,ఎరువులు అందేలా చూడాలని కోరారు.వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధించకుండా నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలని,సాగునీరు,ఎరువులు,విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతుల సంక్షేమాన్ని కాపాడాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

# శ్రామిక రాజ్య స్థాపనకు విప్లవ కమ్యూనిస్టు పార్టీ అవసరం"




సత్తుపల్లి,ఆర్ సి,అక్టోబర్ 13 (తెలుగుగళం)న్యూస్: కార్మిక, రైతాంగ వర్గ ప్రయోజనాలే లక్ష్యంగా మార్క్సిస్టు సిద్ధాంతంతో పనిచేసే విప్లవ కమ్యూనిస్టు పార్టీ అవసరమని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ నాయకురాలు కె. రమ అన్నారు. సత్తుపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో మూడో రోజు కె. రమ, ఎం. కృష్ణ ప్రసంగించారు. కమ్యూనిస్టు పార్టీల మధ్య సిద్ధాంత ఐక్యతతోనే శ్రామిక రాజ్య స్థాపన సాధ్యమని పేర్కొన్నారు. కుల, మతాల పేరుతో పాలకులు శ్రామిక వర్గ ప్రజలను విడదీస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, గుమ్మడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తరగతులకు 15 జిల్లాల నుంచి 200 మంది కార్యకర్తలు హాజరయ్యారు.

# కమిషన్ల గురించి మాట్లాడే అర్హత రాజయ్యకు లేదు!

**దేవాదుల అభివృద్ధిలో కడియం శ్రీహరి కీలక పాత్ర.. రెండున్నరేళ్లలో రూ.1,500 కోట్లతో అభివృద్ధి**

**ధర్మసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెసరు రమేష్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం**

ధర్మసాగర్ (తెలుగు గళం) అక్టోబర్ 13: ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెసరు రమేష్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెసరు రమేష్ మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు అభివృద్ధిలో కడియం శ్రీహరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేవాదుల పనులకు రూ.1.04 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ రాజయ్య హయాంలో పనులు ప్రారంభం కాలేదని ఆరోపించారు. 15 ఏళ్ల పాటు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని వారు, ప్రస్తుతం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కడియం శ్రీహరిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. శ్రీహరి రెండున్నరేళ్ల కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ.1,500 కోట్ల నిధులు కేటాయించారని పేర్కొన్నారు.



కమిషన్లపై మాట్లాడే నైతిక అర్హత రాజయ్యకు లేదు: కాంగ్రెస్ నేతలు

పెద్ద పెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, పెసరు రమేష్, యాకూబ్ మాట్లాడుతూ దళితబంధు, టెక్స్టైల్ పార్కు అంశాల్లో కమిషన్ల ఆరోపణలు చేస్తూ రాజయ్యపై విమర్శలు గుప్పించారు. గతంలో ప్రతి పనిలోనూ కమిషన్లకే ప్రాధాన్యం ఇచ్చారని, అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ ఆరోపణలపై రాజయ్య స్పందన తెలియాల్సి ఉంది.రాజకీయ విమర్శలు అభివృద్ధి, విధానాలకే పరిమితం కావాలని, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించిన తర్వాతే విమర్శలు చేయాలని హితవు పలికారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శులు మునిగాల యాకూబ్, బత్తిని ఎల్లాగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, మండల సమన్వయ కమిటీ సభ్యులు చాడ నరసింహారెడ్డి, కొత్తపెల్లి బిక్షపతి, యాకూబ్ పాషా, సర్పంచులు మాచర్ల జ్యోతి, ఏలియా, తోట నాగరాజు, ఉపసర్పంచ్ కొంతం కొమురమ్మ, ధర్మసాగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంటె సాంబరాజు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దారం కాలువకట్ట,రేజర్ల లాకులు ఎత్తివేత"పలు చెరువులకు నీరు మళ్లింపు "

**• సాగునీరు రాకతో రైతుల మోములో ఆనందం"**



సత్తుపల్లి/వేంసూరు, అక్టోబర్, 13 (తెలుగు గళం)న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సిద్దారం కాలువ కట్ట వద్ద లాకులను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు మంగళవారం ఇరిగేషన్ శాఖ అధికారులు ఎత్తివేశారు.దీంతో సదాశివునిపాలెం గ్రామంలోని నల్లచెరువుకు దాని నుండి భీమవరం గ్రామ చెరువులోకి మరియు తుమ్మల చెరువుకు సాగు నీరు మళ్ళించారు.అంతే కాకుండా పొలిమేర కాలువ ద్వారా సాగు నీళ్ల పంట చేలకు చేరేలా చర్యలు తీసుకున్నారు.రేజర్ల గ్రామ లాకులు ఎత్తి బియ్యంకుంట ద్వారా భీమవరం చెరువులోకి సాగు నీళ్ల వచ్చేలా మార్గం సుగమం చేశారు.దీంతో వరిపంట చేలు ఎండిపోకుండా జీవం పోసే దానికి సాగు నీళ్ల ఎంతో ఉపయోగకరమని రైతులు స్పష్టం చేశారు.రైతన్నల మోములో ఆనందం వ్యక్తం అయ్యింది.ఈ కార్యక్రమంలో: ఇరిగేషన్ శాఖ డివిజనల్ ఇంజినీర్ సతీష్,జూనియర్ ఇంజినీర్ మల్లికార్జునరావు,భీమవరం గ్రామ సర్పంచ్ వంట్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచలకోనలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**• ధాన్యలక్ష్మి అలంకారంలో ఆదిలక్ష్మి అమ్మవారు**



నెల్లూరు జిల్లా రాపూరు(తెలుగు గళం):- నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామివారి పట్టమహిషి ఆదిలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 11వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు అక్టోబర్ 20వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అమ్మవారు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ధాన్యలక్ష్మి రూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు పెంచలకోనకు తరలివచ్చారు.ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజలతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ ఈవో కోవూరు జనార్దన్ రెడ్డి ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు.

# బద్వేల్ టిడిపి బీసీ అసంతృప్తికి నేటి భేటీ లో... సమాధానం దొరుకుతుందా..?

**• బద్వేల్ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్ వ్యవహారశైలిపై కొందరు బీసీ నేతలు అసంతృప్తి...**

తెలుగు గళం న్యూస్ కడపజిల్లా అక్టోబర్ 13: కడప జిల్లా.. బద్వేల్ రాజకీయాల్లో బీసీ అసంతృప్తి ఇప్పుడు కీలక చర్చకు దారితీస్తోంది. అధికార టీడీపీలో బీసీ నేతలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదన్న అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో, యాదవ సామాజిక వర్గానికి చెందిన ఓ నేత వైసీపీతో టచ్‌లోకి వెళ్లినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నట్టు సమాచారం. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బీసీ నేతకు అవకాశం కల్పించే అంశాన్ని వైసీపీ పరిశీలిస్తోందన్న చర్చ ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యం తెచ్చింది. బద్వేల్ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్ వ్యవహారశైలిపై కొందరు బీసీ నేతలు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. తమకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఫిర్యాదు చేసినట్లు కూడా రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే ఈ ఫిర్యాదు లోని అంశాలు, పార్టీ నాయకత్వం స్పందన పై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు, బీసీ నేతల అసంతృప్తిని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందన్న చర్చ స్థానిక రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో టీడీపీ అధిష్ఠానం స్పందించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడు నేటి ఉదయం 10 గంటలకు బద్వేల్ బీసీ నేతలతో సమావేశం కానున్నట్టు సమాచారం. టిడిపి నేతల అసంతృప్తికి కారణాలేమిటి? నేతలు చేస్తున్న ప్రధాన డిమాండ్లేమిటి? పార్టీ నాయకత్వం వారి అభ్యంతరాలను ఎలా పరిష్కరించనుంది? అన్న అంశాలపై ఈ భేటీలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది అంటున్న బద్వేల్ టిడిపి నేతలు.. అసంతృప్త నేతలను బుజ్జగించి పార్టీలోనే కొనసాగించే ప్రయత్నం చేస్తారా? లేక స్థానిక రాజకీయ సమీకరణాల్లో మార్పులకు అవకాశం ఏర్పడుతుందా? అన్నది ఇప్పుడు బద్వేల్ లో చర్చనీయాంశంగా మారింది. బీసీలకు ప్రాతినిధ్యం కల్పించడం మాత్రమే కాదు.. నిర్ణయాల్లో వారికి సముచిత భాగస్వామ్యం కల్పించడమే అసలు పరీక్ష. బద్వేల్ లో జరుగుతున్న పరిణామాలను కేవలం కొందరు నాయకుల మధ్య విభేదాలుగా చూడలేం. స్థానిక సంస్థల్లో పదవులు, పార్టీ నిర్ణయాల్లో భాగస్వామ్యం, సామాజిక వర్గాలకు లభించే ప్రాధాన్యం వంటి అంశాలు రాజకీయ నాయకత్వంపై ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా బీసీ నేతల అసంతృప్తి బహిరంగ చర్చకు వచ్చినప్పుడు, పార్టీలు తమ సామాజిక సమీకరణాలను ఎలా నిర్వహిస్తున్నాయన్న ప్రశ్న ముందుకొస్తుంది. అయితే ప్రస్తుత అసంతృప్తి ఎంత విస్తృతంగా ఉంది? ఎంతమంది నేతలు పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నారు? అన్న వివరాలు ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. వైసీపీ వ్యూహం కూడా ఈ పరిణామాల్లో కీలకంగా మారే అవకాశం ఉంది. బీసీ నేతకు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిత్వం కల్పించాలన్న ఆలోచన నిజంగా కార్యరూపం దాలిస్తే, అది బద్వేల్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయవచ్చు. అయితే అభ్యర్థిత్వం పై చర్చకు, అధికారిక నిర్ణయానికి మధ్య తేడా ఉంది. యాదవ నేత పార్టీ మారతారా? టీడీపీ లోనే కొనసాగుతారా? అన్న




ప్రశ్నలకు ప్రస్తుతం సమాధానం లేదు. నేటి సమావేశం టీడీపీ నాయకత్వానికి కూడా ఒక పరీక్షే. అసంతృప్తిని కేవలం బుజ్జగింపులతో చల్లార్చడం కంటే, దానికి దారితీసిన కారణాలను గుర్తించి పరిష్కరించడం ముఖ్యం. బీసీ నేతల అభ్యంతరాలకు స్పష్టమైన సమాధానం, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో పారదర్శకత, పదవుల విషయంలో న్యాయబద్ధమైన విధానం ఉంటేనే అసంతృప్తి తగ్గే అవకాశం ఉందంటున్నారు మేధావి వర్గం. బద్వేల్ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి నేటి భేటీపైనే ఉంది. అక్కడి చర్చలు టీడీపీలో అసంతృప్తిని తగ్గిస్తాయా? వైసీపీకి రాజకీయ అవకాశం కల్పిస్తాయా? లేక రెండు పార్టీలూ తమ బీసీ రాజకీయ వ్యూహాలను పునఃసమీక్షించుకునే పరిస్థితి వస్తుందా? అన్నది తేలాల్సి ఉంది. బద్వేల్‌లో బీసీ అసంతృప్తికి నేటి భేటీ సమాధానమవుతుందా? లేక బద్వేల్లో కొత్త రాజకీయ సమీకరణాలకు నాంది పలుకుతుందా.. వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న రాజకీయ మేధావులు.

Printed and Published by BARISHETTI SRIKANTH on be half Of Telugu galam
H.No: H.NO: 8-2-293/82/BJR/127, BJR NAGAR, FILM NAGAR, GREATER HYDERABAD(M.CORP), PO:JUBILEE HILLS, HYDERABAD, TELANGANA - 500033.
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.